# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్   సంపుటి : 1   సంచిక : 21   ఆదివారం 01- 9-2024   పేజీలు : 4   వెల రూ.- 3




# దోచిన సొమ్మును విదేశాల్లో దాచారు

మిగతా 2లో

## బిఆర్ఎస్ అవినీతితో ప్రజాధనం దుర్వినయోగం

## ఏమొహం పెట్టుకుని కెసిఆర్ మళ్లీ వస్తారు

## 2 లక్షల రుణమాఫీచేసి చూపించాం

## రామగుండం బహిరంగ సభలో డిప్యూటి సిఎం

పెద్దపల్లి,ఆగస్ట్31 మనవెలుగు
బీఆర్ఎస్ నేతలు దోచిన సొమ్మును విదేశాల్లో దాచిపెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. రామగుండం బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. ఏ మొహం పెట్టుకుని కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని విమర్శించారు. రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ కానీ రైతులెవరూ అధైర్య పడొద్దని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు.

### రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్

- జెన్‌కో, సింగరేణిల భాగస్వామ్యంలో ఏర్పాటు
- పవర్ ప్లాంట్‌కు సిఎం రేవంత్ కూడా సుముఖం
- రామగుండంలో బి పవర్‌హౌస్‌ను సందర్శించిన భట్టి, మంత్రులు






## రాష్ట్రానికి రెడ్ అలర్ట్..

### ఈ ప్రాంత ప్రజలు జాగ్రత్త..!

- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు
- మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం
- ఇవాళ, రేపు తెలంగాణ రాష్ట్రానికి భారీ నుంచి అతి భారీ వర్షాలు



## ప్రాజెక్టులను ఉపయోగించుకోలేని దద్దమ్మలు

- ముందు సాగునీటి సమస్యలు పరిష్కరించండి
- జన్మలో ఉత్తమ్ సిఎం కాలేడు
- జగదీశ్ రెడ్డి

వివరాలు 2లో

# పటాన్‌చెరులో హైడ్రా కమిషనర్ పర్యటన

## సాకి చెరువుల అక్రమ కట్టడాల పరిశీలన

## చెరువుల 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు గుర్తింపు

## పలుచోట్ల అనుమతులు ఇచ్చిన అధికారుల జాబితా సిద్ధం

హైదరాబాద్,ఆగస్ట్31మనవెలుగు : నగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కు పంజా కొనసాగుతోంది. ఇప్పటికే పలు చోట్ల కూల్చివేతలు చేపట్టారు. శనివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పటాన్‌చెరులో సుడిగాలి పర్యటన చేపట్టారు. స్థానిక సాకి చెరువును పరిశీలించారు. ఇక్కడ కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి.. అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే చెరువులో 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

- మిగతా 2లో పేజిలో





## పట్టాలకెక్కిన మరో మూడు కొత్త వందే భారత్ రైళ్లు

వర్చువల్‌గా పచ్చ జెండా ఊపిన ప్రధాని మోడీ

సామాన్యులకు రైల్వేలను చేరువ చేస్తున్నామని వెల్లడి

వివరాలు 2లో

# రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ సిఎం

## విద్యార్థులు రోడ్డెక్కినా చలనం లేదు- పురుగుల అన్నంతో విద్యార్థులకు నరకం

## పాలమాకుల కస్తూర్బా విద్యాలయం సందర్శన

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు విమర్శలు



రంగారెడ్డి,ఆగస్ట్31 మనవెలుగు రేవంత్ రెడ్డి యూ ఆర్ ఏ ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్.. నువ్వు పూర్తిగా విఫలం అయిపోయావు అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉంది, సోషల్ వెల్ఫేర్ కూడా ముఖ్యమంత్రి దగ్గరే ఉంది మీ శాఖలోనే ఈ రకంగా జరుగుతుంటే నువ్వు ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లాలోని పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి

మిగతా 2లో

# వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

మిగతా 2లో

## ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవాలి

## వరదప్రాంతాల్లో ప్రజలను హెచ్చరించండి

## వర్షాల నేపథ్యంలో కలెక్టర్లకు సిఎస్ సూచనలు

హైదరాబాద్,ఆగస్ట్31 మనవెలుగు
వర్షాల వల్ల ఎలాంటి ఆకస్మిక విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్లను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జీహెచ్ఎంసీ, సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. లోతట్టు, వరద ప్రజలు వెళ్లకుండా నిఘా వేయాలని చెప్పారు. ఉధృతంగా పారే వాగుల వద్ద ఒక



అధికారిని ప్రత్యేకంగా నియమించి, పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాల దృష్ట్యా జిల్లాల్లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించుకునే నిర్ణయం జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

## ప్రాజెక్టులను ఉపయోగించుకోలేని దద్దమ్మలు

సూర్యాపేట,ఆగస్ట్31 ఏళ్లుగా కట్టిన ప్రాజెక్టుల నుండి నీటిని అందించడం చేతగాక అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు' అంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నీళ్ళ కోసం, విద్యుత్ కోసం ధర్నాలు జరుగుతున్నాయని.. ముందు వాటి గురించి మాట్లాడాలని హితవుపలికారు. తిట్ల దండకం మాట్లాడితే చివాట్లు తప్ప ఉత్తమ్ సీఎం కాలేరన్నారు.మంత్రి పదవిపై ఉత్తమ్ పునరాలోచనల చేయాలంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనాల్సిన మాటలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తమపై వాడుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... "నీ కంటే వెనక వచ్చి సీఎం పదవి గుంజుకుంటే చేతగాని దద్దమ్మ ఉత్తమ్ అంటూ విమర్శలు గుప్పించారు. సాగునీటి ధర్నాలు ఇలానే కొనసాగితే యాసంగి నాటికి ప్రజల్లో తిరగలేరన్నారు. ప్రజా ధనంతో హెలికాప్టర్లలో తిరుగుతూ ఉత్తమ్ సొల్లు మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. సాగు నీరు అందించలేక ఇరిగేషన్ మంత్రిగా ఉత్తమ్ విఫలం అయ్యారన్నారు. చేతకాకపోతే మంత్రి పదవిపై ఉత్తమ్ పునరాలోచన చేయాలన్నారు.

## వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజి (తరువాయి)



భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ శాంతిక ుమారి కలెక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. డీజీపీ జితేందర్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, ÷ర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, మున్సిపల్ పరిపాలన విభాగం సంచాలకులు గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణతో పాటు సరిహద్దుల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. భారీ వర్షాలు, వరదలతోనే తీసుకునే జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్య పరచాలన్నారు. గ్రామాలు, పట్టణాలలోని మంచినీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు.వైద్య బృందాలను అప్రమత్తం చేశామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు సిద్ధంగా ఉంచామని చెప్పారు.

## పట్టాలకెక్కిన మరో మూడు కొత్త వందే భారత్ రైళ్లు

న్యూఢిల్లీ,ఆగస్ట్3: ఏళ్లుగా నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపడంలో భారతీయ రైల్వే ఎంతో పురోగతి సాధించిందని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే రైల్వే లక్ష్యమని, అప్పటి వరకు ఆగేది లేదని పేర్కొన్నారు. మూడు వందేభారత్ రైళ్లను శనివారం వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా.. రైల్వే కొత్త ఆశలు చిగురింపజేస్తోందని పేర్కొన్నారు. లఖ్‌నవూ- మేరఠ్, మదురై- బెంగళూరు, చెన్నై- నాగర్‌కోయిల్ మధ్య వందేభారత్ రైళ్లను శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

## దోచిన సొమ్మును విదేశాల్లో దాచారు

(మొదటి పేజి (తరువాయి)



కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ సమయంలో ప్రజల మనసులు గెలు చుకుందన్నారు భట్టి. ఉద్యోగులకు ప్రతి నెల ఫస్ట్ కే జీతాలిస్తున్నామని చెప్పారు. రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పాం చేసి చూపించామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రూ. కోటితో ఇన్సురెన్స్ చేశామన్నారు. విద్యుత్ కార్మికులు 24 గంటలు పనిచేస్తున్నారని చెప్పారు. థర్మల్ పవర్ ప్రాజెక్టు పెద్తాం.. సోలార్ పవర్ ప్రాజెక్టు తెస్తామన్నారు భట్టి. పవర్ సర్ ప్లస్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దు తామన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ను అమ్ముతామన్నారు. సోలార్ పవర్ ఎ÷-లాంట్ లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఏటా మహిళలకు 20 వేల వడ్డీలేని రుణాలిస్తామని భట్టి విక్రమార్క అన్నారు.

## రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్

పెద్దపల్లి,ఆగస్ట్31 పెద్దపల్లి జిల్లాలోని రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలన్న నిర్ణయానికి వచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డితో సైతం చర్చించామన్నారు. రామగుండంలో బి పవర్‌హౌస్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. కొద్ది రోజుల్లోనే పవర్ ప్రాజెక్టుపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. సింగరేణి - జెన్‌కో జాయింట్‌గా పవర్ ప్రాజెక్టును ప్రారంభించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. అందరి కోరిక మేరకు బి పవర్ హౌస్ పవర్ ప్రాజెక్టును ముందుకుతీసుకెళ్తామని తెలిపారు. 'అతి త్వరలోనే పవర్ ప్రాజెక్టు టెండర్లు పిలుస్తాం. భూ సేకరణపై ప్రతిపాదన త్వరగా పంపించాలని అధికారులను కోరామని వివరించారు. . 50 సంవత్సరాలుగా ఈ ప్రాంతం వెలుగునిచ్చింది. సాగునీటిని కూడా తీసుకువచ్చింది. ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు పవర్ ప్రాజెక్ట్‌ను విస్తరించాలని నా దృష్టికి తీసుకువచ్చారు.

# పటాన్‌చెరులో హైడ్రా కమిషనర్ పర్యటన

(మొదటి పేజి (తరువాయి)

చెరువు వద్ద తూములు బంద్ చేసి ఇన్‌కోర్ సంస్థ అపార్టుమెంట్ కట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అపార్టుమెంట్‌ను రంగనాథ్ పరిశీలించారు. వైకాపా అధ్యక్షుడు జగన్‌కు నోటీసుల ప్రచారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. సోషల్‌మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇదిలావుంటే హైడ్రా బుల్డోజర్ చెరువుల్లో నిర్మాణాలు జరిపిన వారి నుంచి అనుమతులు ఇచ్చిన వారి పైకి మళ్లిన విషయం తెలిసిందే. అసలు చెరువుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరనేది ఆరా తీసి మరీ 50 మందికి పైగా అధికారులను జాబితాను తయారు చేయడం జరిగింది. మొత్తానికి అధికారుల గుండెల్లో హైడ్రా రైళ్లు పరిగెత్తిస్తోంది. తాజాగా సైబరాబాద్ ఈవోడబ్ల్యూ వింగ్ అధికారులు ఆరుగురు అధికారులపై కేసులు నమోదు చేశారు. వారిలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏకు చెందిన అధికారులు ఉన్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు.చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుధామ్స్.. బాచుపల్లి ఎంఆర్ఓపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే మేడ్చల్ మల్కాజ్‌గిరి ల్యాండ్ రికార్డ్స్ హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. హెచ్ఎండీఏ సిటీ ప్లానర్ రాజకుమార్ పై కేసు నమోదైంది. హైడ్రా సిఫారసుల మేరకు ఆయా అధికారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. హైదరాబాదులో చెరువుల్లో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లో కేసులను సీపీ అవినాష్ మహంతి నమోదు చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు. కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో 72 బృందాలను ఏర్పాటు అయ్యాయి. అదనపు సిబ్బందితో హైడ్రా మరింత స్టాం÷-రగ్‌గా తయారైంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకూ అన్ని హైడ్రా డైరెక్షన్‌లోనే జరగనున్నాయి. త్వరలోనే హైడ్రా పోలీసు స్టేషన్ సైతం ఏర్పాటు కానుంది. గతంలో ఇరిగేషన్, మున్సిపల్ శాఖలతో నోటీసులు ఇప్పించగా.. ఇకపై హైడ్రా పేరుతోనే నోటీసులు జారీ కానున్నాయి. ముందుగా చెరువుల్లో నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. వారందరినీ హిట్ లిస్ట్‌లో చేర్చి మరీ చుక్కలు చూపిస్తోంది. ఇప్పటికే 50 మంది అధికారుల చిట్టాను సిద్ధం చేసిన హైడ్రా అధికారులు ఇప్పుడు ఆరుగురిపై ఏకంగా క్రిమినల్ కేసులు నమోదు చేశారు.మరోవైపు మియాపూర్ అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. మియాపూర్ చెరువులో అక్రమ కట్టడాలు చేసిన బిల్డర్‌పై కేసు నమోదు చేశారు. మ్యాప్స్ ఇన్ఫ్రా యజమాని సుధాకర్ రెడ్డి పై రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేశారు. మ్యాప్స్ కంపెనీ సుధాకర్ రెడ్డితో పాటు పలువురిపై అధికారులు కేసులు నమోదు చేశారు. హైడ్రా సిఫార్సు మేరకు అధికారులు కేసులు నమోదు చేయడం జరిగింది. ఎర్రగుంట చెరువులో ఆక్రమణలు చేసి బహుళ అంతస్తు భవనాలను మ్యాప్స్ నిర్మించింది. ఈర్ల చెరువులో బహుళ అంతస్థుల భవనాలు నిర్మించిన ముగ్గురు బిల్డర్స్‌పై కేసులు నమోదయ్యాయి.

# రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ సీఎం

(మొదటి పేజి (తరువాయి)



హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్ మాటలు కోటలు దాటుతాయి.. చేతల్లో మాత్రం శూన్యం. విద్యాశాఖ, సోషల్ వెల్ఫేర్ సీఎం దగ్గరే ఉన్నాయి. కానీ హాస్టల్ విద్యార్థులకు అందాల్సిన కాస్మోటిక్ ఛార్జిలు అందడం లేదు. మెస్ బిల్లులు విడుదల చేయడం లేదు. పిల్లలకు పురుగులతో కూడిన అన్నం పెడుతున్నారు. మీ శాఖలోనే ఈ రకంగా జరుగుతుంటే యూ ఆర్ ఏ ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్. యూ ఆర్ ఫెయిల్ టేక్ కేర్ ఆఫ్ ద స్కూల్స్ అండ్ రెసిడెన్సియల్స్ స్కూల్స్.. నీవు పూర్తిగా విఫలం అయ్యావు. మాటలు కాదు.. యాక్షన్‌లో చేసి చూపించు. పిల్లల గురించి ఆలోచించు అని హరీశ్‌రావు సూచించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎలా గుంజుకుందాం.. ప్రతిపక్షాల గొంతు ఎలా నొక్కుదాం.. ఎలా ఇబ్బంది పెడుదామని ఆలోచిస్తున్నావు.. పాలన వదిలిపెట్టావు. నేల విడిచి సాము చేస్తున్నవ్. పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టు. చక్కగా చదువు చెప్పే పని చేయ్. ఆ పని చేత కాదు. మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టే పని చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ పిల్లలను చూసి సోయి తెచ్చుకుని గురుకులాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆడపిల్లలు రోడ్డెక్కి ధర్నా చేస్తుంటే ఈ ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని నిలదీశారు. ఆడపిల్లలు రెండు కిలోమీటర్లు నడిచి జాతీయ రహదారి మీద ధర్నా చేస్తే ఈ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు స్పందన లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. పిల్లల బాధ తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చాం. పిల్లల కళ్లలో నీళ్లు కారిపోతున్నాయి. దుఃఖాన్ని ఆపులేకపోతున్నారు. భయంతో వణికిపోతున్నారు. ఇప్పటికే విపరీతంగా కర్రలు విరిగిపోయేలా కొడుతున్నారని ఏడుస్తున్నారు. పిల్లల పరిస్థితి చూస్తుంటే మా కళ్లల్లో కూడా నీళ్లు ఆగలేదు. అన్నంలో పురుగులు వస్తున్నాయని చెబితే, వాటిని తీసేసి తినండిని టీచర్లు చెబుతున్నారని పిల్లలు చెప్పారు. పాఠాలు సరిగా చెప్పడం లేదు. మంచి భోజనం లేదు. కనీస సౌకర్యాలు కూడా లేవని పిల్లలు బాధపడుతున్నారు.

ఒక జత బట్టలు మాత్రమే ఇచ్చారని ఆరో తరగతి పిల్లలు చెబుతున్నారు. బుక్స్ కూడా ఇవ్వలేదు. బట్టలు రావు.. పుస్తకాలు రావు.. కడుపు నిండా భోజనం పెట్టే పరిస్థితి లేదు. గతంలో కేసీఆర్ సన్నబియ్యంతో భోజనం పెడితే.. ఇవాళ గొడ్డుకారంతో భోజనం పెడుతున్నారు. ప్రతి రోజు కోడిగడ్డు ఇవ్వాలని ఉంది. వారానికి రెండుసార్లు ఇస్తున్నారు. ఆ కోడిగుడ్లు వాసన వస్తున్నాయని, వాటిని తినకలేకపోతున్నామని పిల్లలు బాధపడు తున్నా రని హరీశ్‌రావు తెలిపారు. ఈ ప్రభుత్వంలో కస్తూర్బా విద్యాలయాలతో పాటు ఇతర గురుకు లాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. విషాహారం తిని పిల్లలు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటి వరకు 500 మంది దాకా ఆస్పత్రి పాలయ్యారు. 38 మంది చనిపోయారు. ఒక వైపు పాము కాట్లు, మరో వైపు ఎలుకలు కొరుకుతున్నాయి. అయినా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రామాయంపేట ఎస్సీ గురకు లంలో 11 మంది, నల్లగొండ బీసీ గురుకులంలో 13 మంది విద్యార్థులను ఎలుకలు కొరకడంతో వారు ఆస్పత్రి పాలయ్యారు. ఒకప్పుడు తెలంగాణ గురుకులాలు దేశానికి ఆదర్శంగా ఉండేవి.

ఇవాళ తల్లిదండ్రులు కూడా కన్నీళ్లు పెట్టుకుం టున్నారు. కులం పేరుతో దూషిస్తు న్నారని పిల్లలు చెబుతున్నారు. ఇప్పటికైనా రివ్యూ చేయండి.. టీచర్లందరిని మార్చండి. నాణ్యమైన భోజనం పెట్టండని రాష్ట్ర ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచించారు.

# రాష్ట్రానికి రెడ్ అలర్ట్..

### ఈ ప్రాంత ప్రజలు జాగ్రత్త..!

హైదరాబాద్, ఆగష్టు 31: తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా మారింది.దీని ప్రభావంతో ఇవాళ, రేపు తెలంగాణ రాష్ట్రానికి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందన్నారు. ఆదివారం తెల్లవారుజామున కళింగపట్నం, విశాఖపట్నం, గోపాల్‌పూర్ తీర ప్రాంతాల్లో తీరం దాటే అవకాశం ఉందన్నారు.ఈ వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా నల్లగొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణ పేట జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. అలాగే, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. శనివారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్నారు. తెలంగాణలో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాగా, ఇప్పటి వరకు నారాయణపేటలో అత్యధికంగా 13 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.

**రెడ్ అలర్ట్ ప్రకటించిన జిల్లాలివే..**

కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్త గూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. ఇక ఆదిలాబాద్, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వర గల్, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## హర్యానా అసెంబ్లీ ఎన్నికలు




ఢిల్లీ: హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీని అక్టోబర్ 5కు మారుస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహించాల్సి ఉండగా..అక్టోబర్ 5కు మార్పు చేసింది. తొలుత అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టాలని నిర్ణయించగా.. జమ్మూకశ్మీర్‌తో పాటే అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడించనుంది.బిష్ణోయ్ కమ్యూనిటీ నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. శతాబ్దాల నాటి అసోజ్ అమావాస్య ఉత్సవాల్లో పాల్గొనేందుకు హర్యానాలోని బిష్ణోయ్ కమ్యూనిటీ ప్రజలు రాజస్థాన్‌కు భారీగా తరలివస్తారు. దీంతో ఎన్నికల సంఘానికి జాతీయ, స్థానిక పార్టీలు.. అఖిల భారత బిష్ణోయ్ మహాసభల నుంచి వినతులు వచ్చాయి. దీంతో ప్రజాస్వామ్యంలో సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్న ఉద్దేశంతో పోలింగ్ తేదీలను మార్చినట్లు ఈసీ ప్రకటించింది. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉండగా, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 40 సీట్లను బీజేపీ సాధించింది. దుష్యంత్ సింగ్ చౌతాలా నేతృత్వంలోని జననాయక జనతా పార్టీ (జేజేపీ)తో పొత్తు పెట్టుకుని అధికారం చేపట్టింది. ప్రస్తుత ఎన్నికల్లో అధికార బీజేపీ హ్యాట్రిక్ కొట్టడానికి ప్రయత్నిస్తోంది.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
ఆదివారం 01
ఆగస్టు 2024

# రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్




మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 31 : రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ.. .అవసరమైతే తప్ప బయటకి రాకూడదని,లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్థంభాలకి దూరంగా ఉండాలని, వాహనదారులు రోడ్డు మీద అత్యంత వేగంగా ప్రయాణించరాదు మరియు రోడ్డు మీద నిలువ ఉన్న నీటి యొక్క లోతును గమనించి ప్రయాణిం చాలని, అజాగ్రత్తగా కల్వర్టులు దాటే ప్రయత్నం చేయరాదని, చేపలు పట్టుటకు, పశువులను మేపడానికి బయటకి వెళ్ళరా దని, ముఖ్యంగా గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని, వర్షం సమయంలో చెట్ల కింద ఉండడం వల్ల పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని,రైతులు వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్ళినప్పుడు కరెంటు మోటర్లతో జాగ్రత్తగా ఉండా లని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని,అత్యవసర సమయంలో %ణఋశ్రీ% 100 ద్వారా పోలీసులకు లేదా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 18004257620 కు తెలుపాలని ఎస్ఐ అనిల్ సూచించారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



జగిత్యాల ప్రతినిధి, (మన వెలుగు ) ఆగస్టు 31:
చీఫ్ సెక్రటరీ తెలంగాణ ఆదేశాల మేరకు శనివారం రానున్న మూడు రోజులలో అతి భారీ వర్షాల దృశ్య జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాస్థాయి అధికారులు మరియు మండల స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్లు అలర్ట్ గా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం కూరుస్తున వర్షాలు దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి, సత్య ప్రసాద్ సూచించారు. వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయి కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత మరియు జాలర్లు సెల్ఫీ. కొరకు మరియు చాపలు పట్టడానికి కొరకు గోదావరి మరియు వాగులు చెరువుల వైపు వెళ్ళొద్దు అని అన్నారు. చెరువుల వద్ద మరియు గోదావరి వద్ద వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు తక్షణ సహాయం కోసం కు డయల్ నెంబర్ 1800 425 7620 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని. వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడద అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ. అదనపు కలెక్టర్లు .ఆర్డీవోలు. సంబంధించిన జిల్లా అధికారులు. డిఎస్పీలు. .మండల స్థాయి అధికారులు .వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి



జగిత్యాల ( మన వెలుగు ) ఆగస్టు 31:తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆదేశాల మేరకు ఆదివారం టీ ఉద్యో గుల జేఏసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే పెన్షన్ విద్రోహ దిన నిరసన ప్రదర్శన ను విజయవంతం చేయా ల ని జగిత్యాల జిల్లా టీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ భోగ శశిధర్ , సెక్రెటరీ జనరల్ గంగుల సంతోష్ కుమార్ లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగుల పాలిటి శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి నిరసనగా ఆదివారం సెప్టెంబర్ ఒకటిన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ, నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లేకార్డులతో జిల్లా కేంద్రంలోని మిని స్టేడియం నుండి ఉద యం 10 గంటలకు 30 నిమిషలకు బయలుదేరి తహసీ ల్ చౌరాస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన ప్రదర్శన చేయాలని టీ ఉద్యోగుల జేఏసీ భాగస్వామ్య సంఘాలైన ఉద్యోగులు ,ఉపాధ్యాయులు ,పెన్షనర్ల సంఘాలను, కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి,టి.జి.ఓ. జిల్లా కార్యదర్శి మామిడి రమేష్,తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా సంఘం అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,నాల్గవ తరగతి సంఘ అధ్యక్షులు చంద్రయ్య, సి.పి.ఎస్.యూ. అధ్యక్షులు గంగాధరి మహేష్, సర్వ సతీష్, మ్యాన పవన్, మహేష్, నాయకులు రవి బాబు, డా. రాజేందర్ రెడ్డి, రవిందర్, మధుకర్, గణేష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు మచ్చ శంకర్, గంగనర్సయ్య, భోగ రమేష్, మల్లా రెడ్డి, తుంగూరి సురేష్, శ్రీనివాస్ గౌడ్, హరికిరణ్, డా.శ్రీనివాస్, డా.సంతోష్, శ్రీనివాస్, పూర్ణచందర్, ఆనంద్, రాజ కుమార్, ముజాహిద్ ఖాన్, సంతోష్, నసీరుద్దీన్ , తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ భాగస్వామ్య సంఘాల నాయకులు ఉద్యోగు లు ,ఉపాధ్యాయులు,పెన్షనర్లు పాల్గొన్నారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం

### పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 31 : పోలీసు శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వ హణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపం నకు సంబంధించిన సమాచా రం కొరకు మాత్రమే రూపొందించిందని,ఈ సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాల లో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టే షన్ లో సమాచారం ఇవ్వాలని అందు ోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు...%https: policeportal.tspolice.gov.in/index.htmnHû site నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలని, గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని,షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగి ంచాలని,గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలని, వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా ఉండే తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియో గించాలని, మండపాల్లో ఎట్టిపరిస్థితులలోను డిజేను ఏర్పాటు చేయరాదని, గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయాలని,గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని, గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడం తో పాటు వాలంటీర్లను నియమించాలని, గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్య మతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమని, విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని,మండపాల్లో ఏదైనా అనుమానా స్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించలని సూచించారు. ఈ పండుగను అందరము శాంతి యుతంగా నిర్వహించుకోవాలని కోరారు.

# భారీ వర్షల వల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 31 : తెలంగాణలోని పలు జిల్లాలతో పాటు హైదరాబాద్ లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక లతో జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ , వాటర్ వర్క్స్ , డిఆర్ఎఫ్ , ఎన్డిఆర్ఎఫ్ బృందాలు ,విద్యుత్ ఇతర విభాగాల అధికా రులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గ ఆదేశించారు. హైదరాబాద్ లో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ఉండడం , ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు... హైదరాబాద్ లో భారీ వర్షం కురిసినప్పుడు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది ఉండి నీళ్ళు వెంటనే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైతే వర్షం కురిసి ఇబ్బందులు ఉన్నాయో ఆయా ప్రాంతాల్లో అధికారులకు ప్రజలు పిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.. సమస్య తీవ్రమైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అధిక వర్షపాతం ఉన్న ప్రదేశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇక్కడ జిహెచ్ఎంసి బృందా లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం కురిసిన సమయంలో లోతట్టు ప్రాంతాలు వారిని అప్రమత్తం చేయాలి. పాత భవనాల వద్ద ఉన్నవారిని ఖాళీ చేపించాలి. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి. వర్షాలు కురిసినపుడు విద్యుత్ స్థంబాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్, జీహెచ్ఎంసీ , హెచ్ఎండిఎ వివిధ విభాగాల అధికా రులు ప్రజలు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# బీజేపీ కార్పొరేటర్ అక్రమ నిర్మాణాలు కూల్చివేత

## నెలకొన్న ఉద్రిక్తత వాతావరణం



మైలార్‌దేవ్‌పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 31 : బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అప్ప చెరువు ఎఫ్‌టీఎల్ నిర్మించిన షెడ్లు, ఇండస్ట్రీస్ నేలమట్టం చేశారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలు తొలగించారు. అయితే కనీసం నోటీసులు ఇవ్వకుండానే అధికారులు కూల్చివేశా రంటూ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆందోళనకు దిగారు. నగరవ్యాప్తంగా హైడ్రా అధికారులు ఆక్రమణదారుల గుండెల్లో నిద్రపోతున్నారు. అక్రమ నిర్మాణాలు కనపడితే చాలు బుల్డోజర్లతో దూసుకెళు తున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందిస్తు చర్యలు చేపడుతున్నారు. అయితే హైడ్రా విష యంలో తెలంగాణ వ్యాప్తంగా మిశ్రమ స్పందన వస్తోంది. కొంతమంది మంచి పని చేస్తున్నారంటూ ప్రశంసిస్తుంటే, మరికొంత మంది పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. బీజేపీ, బీఆర్ ఎస్ నేతలు సైతం పేదల ఇళ్లు కూల్చవద్దంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. అయినా సొంత పార్టీ నేతలు, ప్రతిపక్ష నేతలు అనే తేడా లేకుండా చెరువుల పరిరక్షణే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు వెళ్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లల్లో ఎక్కడ కట్టడాలు కనిపించినా సరే కూల్చివేత లకు రంగం సిద్ధం చేస్తోంది.తాజాగా మైలార్‌దేవ్‌పల్లి బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అప్ప చెరువు ఎఫ్‌టీఎల్ నిర్మించిన షెడ్లు, ఇండస్ట్రీస్ నేలమట్టం చేశారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలు తొలగిం చారు. అయితే కనీసం నోటీసులు ఇవ్వకుండానే అధికారులు కూల్చివేశా రంటూ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోం ంటూ ఆయన మండిపడ్డారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా ఎలా కూలుస్తారంటూ ఆయన నిరసనకు దిగడంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.మరోవైపు రంగారెడ్డి జిల్లా గగన్ పహాడ్ అక్రమ నిర్మాణాలు కూల్చివేతల్లో ఉద్రిక్తత నెలకొంది. అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తుండగా హైడ్రా అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆందోళనకు దిగారు. ఏళ్ల తరబడి ఇక్కడే నివసిస్తున్నామని, ఇళ్లను కూల్చేందుకు తాము అంగీకరించమని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పలువురు స్థానికుల ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భారీ బందోబస్తు నడుమ అక్రమ కట్టడాలు కూల్చివేశారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
ఆదివారం 01 ఆగస్టు 2024

# భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## – శాంతినగర్ ఎస్ఐ సంతోష్



జోగులాంబ గద్వాల్, ( మన వెలుగు ) ఆగస్టు 31 : భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సంతోష్ అన్నారు.జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం శాంతినగర్ పోలీసు కార్యాలయంలో ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ...వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని, శాంతినగర్ ప్రజలకు విజ్ఞప్తి చేయునది ఏమనగా, ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొనవలెను అని కొన్ని సూచనలు చేశారు.పాతబడ్డ ఇండ్లలో ఎవరైనా నివసిస్తున్నచో వారు కొద్ది రోజులు మీకు తెలిసిన వారి ఇంట్లో నివాసం ఉండగలరు, కరెంటు స్తంభాల దగ్గరకు మరియు కరెంటు పనిముట్ల దగ్గరకు పోరాదు, ఎక్కడైనా చెట్లు విరిగిపడిన మరియు స్తంభాలు విరిగిపడిన కరెంటు వైర్లు తెగిపడిన వెంటనే విద్యుత్ అధికారులకు గ్రామ అధికారులకు మరియు పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు, ఎక్కడైనా అధిక వర్షాలకు చెరువుల నుండి వాగులు పొంగిపొర్లుతున్నచో వాటి పక్కన ఉన్న రోడ్లపైకి వెళ్ళరాదు, రోడ్డుపై వాహనాలలో వెళ్లేటప్పుడు చిన్నగా మరియు జాగ్రత్తగా వెళ్లగలరు,అనవసరంగా ఇంటి నుండి బయటికి రారాదు,వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కిందికి స్తంభాల కిందకి వెళ్ళరాదు వెళ్లి పిడుగుపాటుకు గురి కాకూడదు, పైన ఉన్న సూచనలను పాటించాలని శాంతినగర్ ఎస్ఐ సంతోష్ తెలియజేశారు.

# గణేశ్ మండప నిర్వాకులారా నవరాత్రి దీక్షలు చేపట్టండి

- భక్తిశ్రద్దలతో పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి
- 30 ఏళ్లుగా నిత్యం భగవంతుడిని పూజిస్తున్నా
- గణేశ్ మండపాలకయ్యే కరెంట్ ఖర్చంతా నేనే చెల్లిస్తా
- మండప నిర్వాహకులను విద్యుత్ శాఖ ఇబ్బంది పెట్టొద్దు
- నిమజ్జనం రోజే కాకుండా 9 రోజులపాటు కనీస సౌకర్యాలు కల్పించండి
- హల్త్ డిపార్ట్ మెంట్ ప్రత్యేకంగాట అంబులెన్స్ లు ఏర్పాటు చేయండి
- ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకుందాం
- కరీంనగర్ ను ఆదర్శంగా నిలుపుదాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై సీపీ ఆధ్వర్యంలో సమీక్ష




కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 31 : వినాయక చవిత ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులంతా తప్పనిసరిగా 9 రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. భక్తి శ్రద్దలతో పూజిస్తేనే కోరిన కోరికలు నెరవేరుతాయని, అందుకు తానే నిదర్శనమన్నారు. గత 30 ఏళ్లుగా నిత్యం భగవంతుని పూజిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు కరీంనగర్ కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహనపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బండి సంజయ్ తోపాటు జిల్లాకలెక్టర్ పమేలా సత్పతి,

ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్ పేయి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడు తూ..గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయ వంతంగా నిర్వహించుకోవాలి. పోలీసులు, అధికారులు పూర్తిగా సహకరించేందుకు సిద్దంగా ఉన్నారు. నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించి కరీంనగర్ ను ఆదర్శంగా నిలుపుదాం. హిందూ సమాజంపై తప్పుడు ప్రచారం జరుగ ుతోంది. ఈ నేపథ్యంలో గణేశ్ ఉత్సవాలు నిర్వహించే వాళ్లంతా తప్పనిసరిగా 9 రోజులపాటు ఉపవాస దీక్షలు తీసుకోవాలని కోరుతున్నా. ఎందుకంటే భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్ష చేపడితే కోరిన కోరికలు తీరుతాయి. అందుకు నేనే ఉదాహరణ. గత 30 ఏళు ్లగా నిత్యం దేవుడిని పూజిస్తు న్న. వినాయకుడు పవర్ ఫుల్ దేవుడు. భక్తితో పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుస్తాడు. అట్లాగే గణేష్ మండపాల వద్ద నిమజ్జనం పూర్తయ్యే వరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరుతున్నా. మండపాల వద్ద కరెంట్ సౌకర్యం కల్పించే విషయంలో విద్యుత్ శాఖ అధికారులు మండప నిర్వాహకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టొదు.

గణేష్ మండపాల నిర్వహణకు అయ్యే విద్యుత్ ఛార్జీలన్నీ నేను చెల్లిస్తా. దయచేసి మండప నిర్వాహకులను బిల్లులు అడగొద్దు. ఈరోజు నుండే కరెంట్ కు ఇబ్బంది లేకుండా,

గణేశ్ విగ్రహాలు తీసుకొచ్చే సమయంలో తీగలు అడ్డు ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా. వినాయక నిమజ్జన ఉత్సవాల సమయంలో ప్రత్యేకంగా అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలి. భోజన సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూడాలి. ఈ విషయంలో అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రులు, హెూటల్స్ అసోసియేషన్ నాయకుల సహకారం తీసుకోండి. నిమజ్జనం రోజు గతంలో కంటే ఎక్కువ క్రేన్లు ఏర్పాటు చేసి తగిన సిబ్బందిని నియమించాలి. అంతిమంగా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతమ య్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్ననని అన్నారు.

# అత్యధిక సభ్యత్వాన్ని నమోదు చేయించండి

- బీజేపీ సభ్యత్వం కావాలంటే 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వండి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 31 : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా బీజేపీ సభ్యత్వాన్ని నమోదు చేయి ంచాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆ పార్టీ కార్యకర్త లకు పిలుపుని చ్చారు. కరీంనగర్ చైతన్యపురిలోని బీజేపీ జిల్లా కార్యాలయా నికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ 'నా బూత్ నా కార్యశాల సభ్యత్వ నమోదు (174 పోలింగ్ బూత్)' కార్యక్రమంలో పాల్గొంన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పోలింగ్ బూత్ ల పరిధితలో అత్యధికంగా పార్టీ సభ్యత్వం నమోదు చేయించేలా క్రుషి చేయాలని కోరారు. బీజేపీ సభ్యత్వం కావాలనుకునే వాళ్లంతా వెంటనే 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. కరీంనగర్ జిల్లాలోని కార్మిక సంఘాలు, కుల సంఘాలు, వ్యాపార, వృత్తి సంఘాలతో పాటు వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరినీ కలిసి బీజేపీ సభ్యత్వం తీసుకునేలా క్రుషి చేయాలి. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, కొలగాని శ్రీనివాష్, ఎర్రం మహేశ్ తదితరులు

# భట్టి విక్రమార్క గోదావరిఖని పర్యటన సందర్భంగా కార్మిక సంఘాల బహిరంగ లేఖ

కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 31 : సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశం గోదావరి ఖని ఐ.ఎఫ్.టియు కార్యాలయంలో నిర్వహించారు. ఈవ్సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు బహిరంగ లేక ద్వారా కార్మికులకు ప్రజలకు ఈ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గుర్తించిన బొగ్గ బ్లాక్ లను సింగరేణి సంస్థకే కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లా డి ఒప్పించి సింగరేణి కంపెనీకి అట్టి బొగ్గ బ్లాకులను ఇచ్చే విషయంపై మీ స్పందనను కోరుతున్నామని, 150 సంవత్స రాల చరిత్ర కలిగిన మన సింగరేణి కంపెనీ ఇవాళ దేశంలో ప్రపంచంలో గొప్ప పేరు ప్రఖ్యాతని సాధించింది. కేంద్ర ప్రభు త్వం భారతీయ జనతా పార్టీ కేంద్రంలో బొగ్గ గనుల వేలం ప్రక్రియను ప్రారంభించి అనేక రాష్ట్రాల్లో కోలిండియాలో ఉన్న బ్లాకుల ను ఇవాళ వేలంపాట ద్వారా బడా కార్పొరేట్




శక్తు లకు అప్పచెప్పుతున్నమని,కానీ సింగరేణి కంపెనీ తన సొంత ఖర్చులతో సొంత నైపుణ్యంతో అనేక బ్లాకులను గుర్తించండి బ్లాకులను సింగరేణి కంపెనీ నడపడం ద్వారా అనేకమంది నిరుద్యోగ ఉపాధి ప్రజల అవసరాలు తీరనున్నాయని,

మాయొక్క విజ్ఞప్తిని పరిశీలించి సింగరేణి కంపెనీ గుర్తించిన సింగరేణి కేటాయించాలని గత నెల రోజుల నుండి సింగరేణి ప్రాంతంలో ఆందోళనలు జరుగుతున్నాయి మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చినట్లయితే సింగరేణి కే ఇస్తామని అనేక హామీలు పలు సందర్భాల్లో ఇచ్చారని,

మీ హామీలకు అనుకూలంగా సింగరేణి కార్మిక వర్గం కోల్బెల్టు నియోజకవర్గాల ప్రజలు మిమ్మల్ని అధికారంలోకి తీసుకు వచ్చారు. వారి ఆశలను వమ్ము చేయకుండా. మీ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతున్న కార్మిక సంఘాలకు మీరు పూర్తిగా సహకరించి కేంద్రంతో పోరాటానికి ముఖ్యమైన పాత్ర పోషిస్తారని మోడీ ప్రభుత్వం కోల్ ఇండియాలో గుజరాత్ లో నేరుగా వారికి ఎలా బ్లాకు ని కేటాయించారు సింగరేణికి కూడా అలాగే కేటాయించాలని మీపై ఆ బాధ్యత ఉందని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవే దిక తరపున అభిప్రాయ పడుతున్నామని,ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు రియాజ్ అహ్మద్, టి శ్రీనివాస్, కృష్ణ, కామేర గట్టయ్య, కుమారస్వా మి, జి రాములు, రత్నకుమార్, ఏ వెంకన్న,ఈ నరేష్, దావు రమేష్, బి అశోక్, దేవి సత్యం, శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంబంధిత నేరాలపై కఠినంగా వ్యవహరించాలి

- జిల్లాకు ఉన్న వర్ష ప్రభావం దృష్ట ప్రజలను అప్రమత్తం చేయాలి

- గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 31 : జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జగిత్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నిర్వహించిన నెల వారి క్రైమ్ మీటింగ్ సమావేశంలో గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండిం గ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని మహిళల సంబంధిత కేసులలో అధికారులు త్వరగతిన స్పందిస్తూ నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఏకీకృత సేవలకోసం ప్రవేశపెట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ ను పటిష్టంగా అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఎస్.హెచ్.ఓ.లు, రిసెప్షన్, బ్లూ కోట్స్, పెట్రో కార్స్, స్టేషన్ రైటర్లు, క్రైమ్ రైటర్లు, క్రైం సిబ్బంది, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, వారెంట్, సమన్స్ సిబ్బంది, టెక్ టీమ్, 5 ఎస్, వర్టికల్స్ పై ఎస్.పి సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సాక్ష్య యాప్ అనేది నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) ద్వారా డెవలప్ చేయబడిన మొబైల్ అప్లికేషన్, ఇది క్రిమినల్ కేసులలో సాక్ష్యాలను రికార్డ్ చేయడం మరియు నిర్వహించడంలో చాలా ఉపయోగపడుతుందని. ఈ అప్లికేషన్ గురించి ప్రతి పోలీస్ అధికారికి అవగాహన అవసరం అన్నారు.వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. వచ్చె నెల 7 వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించి న వేడుకలను ప్రజలు శాంతి యుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాల న్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వ వద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. పోలీస్ అదికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాల న్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. సమస్యాత్మక



ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశా ల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశంలో డిఎస్పీ రఘు చందర్ డిసిఆర్బీ,ఎస్బి,ఐటి కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫిక్ ఖాన్, సిఐలు వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, రామ్ నర్సింహారెడ్డి, మరియు ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.